ప్రజా
రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -22 పేజీలు - 08 వెల - 06/- ఆదివారం 4 మే 2025

మానవాళి మనుగడకు ఉగ్రవాదం
ప్రమాదకరం..!

- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం
- దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం
- మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ
- అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియా సమావేశం

న్యూఢిల్లీమే, 03, రిపబ్లిక్ న్యూస్ :- మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు.
మిగతాది 2లో...

పాక్‌పై భారత్
ఆర్థిక దాడి

దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ కఠిన చర్యలు

వాయు, ఉపరితల మార్గాల్లో మెయిల్స్, పార్సిళ్ల మార్పిడి నిలిపివేత

ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడి

అధికారుల బాధ్యతారాహిత్యం?

సింహాచలం దుర్ఘటన

: విచారణలో వెలుగు చూస్తున్న కీలక అంశాలు

కమిటీ విచారణలో ఆలయ ఈవో, ఇంజినీరింగ్, టూరిజం కార్పొరేషన్ అధికారుల బాధ్యతారాహిత్యం

గోడ నిర్మాణానికి డిజైనలు, అనుమతులు లేని వైనం

మూడు అంతస్తులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు లేని వైనం వెలుగులోకి

మోదీ మద్దతు, వ్యాఖ్యలతో
రాష్ట్రానికి భరోసా ..!

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- ఇక అంతా మీ చేతుల్లో ఉంది: మంత్రి నారాయణతో సీఎం చంద్రబాబు
- అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ సభ విజయంపై సీఎం హర్షం
- మోదీ మద్దతు, వ్యాఖ్యలతో రాష్ట్రానికి భరోసా లభించిందన్న సీఎం
- సభ విజయానికి సమష్టి కృషి కారణమని నేతలకు అభినందనలు.
- మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి నారాయణకు నిర్దేశం

అమరావతి మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతం కావడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అమరావతి ఆవశ్యకతను చాటిచెప్పేందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పనులను పునఃప్రారంభించినట్లు సీఎం స్పష్టం చేశారు. మిగతాది 2లో...

కుల గణన కాదు.. కులాల సర్వే చేశారు

తూతూ మంత్రంగా కాంగ్రెస్ కార్యక్రమం

రాజ్యాంగబద్ధంగా కుల, జనగణనచేస్తాం

దేశంలో మౌలిక వసతులకు రూ.లక్షల కోట్లు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, **మే, 03, రిపబ్లిక్ న్యూస్ :-** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయలేదని, కులాల సర్వే మాత్రమే చేసింద ని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆ సర్వే కూడా తూతూమంత్రంగా ముగించిందని, బీసీలకు అన్యాయం చేసేలా ముస్లింలను బీసీ జాబితాలో చేర్చిందని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కులగణనను రాజ్యాంగం ప్రకారం, చట్ట ప్రకారం చేయాలని అన్నారు. తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా దేశంలో మిగతాది 2లో...

రైతుల కష్టాలు పట్టవా?

మీరు కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?

ప్రభుత్వంపై జగన్ ఫైర్

ప్రభుత్వం మార్కెట్లో జోక్యం చేసుకోవడం లేదని విమర్శ

మిర్చి కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను మోసం చేసిందంటూ ఆగ్రహం

అమరావతి మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారి గోడును పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వ యంత్రాంగం కనీసం స్పందించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబును ఉద్దేశించి ట్వీట్ చేశారు.“చంద్రబాబు గారూ%"% కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?
మిగతాది 2లో...

ఓవైపు ఎండలు
మరోవైపు పిడుగులు...

ఆంధ్రప్రదేశ్‌లో భిన్న వాతావరణ పరిస్థితులు

సోమ, మంగళవారాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన వర్ష సూచన

ఆదివారం పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులకు ఆస్కారం

తిరుపతి జిల్లాలో అత్యధికంగా 42.8ళీ%జ% ఉష్ణోగ్రత నమోదు

అమరావతి మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ స్పందించారు. ఒకవైపు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిగతాది 2లో...

అందగత్తెలు వచ్చేస్తున్నారు!

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మిస్ కెనడా మోరిసన్‌కు సంప్రదాయ స్వాగతం

నేడు, రేపు 120 దేశాల పోటీదార్ల రాక

మిస్‌వరల్డ్ వేదికగా మెడికల్ టూరిజంపై ప్రచారం.. 16న ‘ఏఐజీ’లో కార్యక్రమం

మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం..!

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-



ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది.

ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

పాక్‌పై భారత్ ఆర్థిక దాడి

దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు

న్యూఢిల్లీ, మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయబద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై పోరులో ఇది ఒకటని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వచ్చింది. రవాణాలో ఉన్న వస్తువులతో సహా పాకిస్థాన్ నుంచి వచ్చే లేదా ఆ దేశం నుంచి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులపై వర్తిస్తుంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో లేదా అక్కడి నుంచి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువుల దిగుమతి లేదా రవాణా అన్నీ కూడా వెంటనే నిషేధించబడతాయి. ఈ నిషేధానికి మినహాయింపు కోసం భారత ప్రభుత్వం

ముందస్తు అనుమతి అవసరమని వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భాతర్ ఇలా మరో గట్టి షాకిచ్చింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక,

2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ఎ÷-లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు

కుదేలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

అందగత్తెలు వచ్చేస్తున్నారు!

హైదరాబాద్,మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. కెనడా నుంచి శనివారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మిస్ కెనడా కా?ృథరన్ మోరిసన్‌కు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు ఘనస్వాగతం పలికారు. యువతులు సంప్రదాయ నృత్యాలు చేస్తుండగా.. తెలంగాణ సంప్రదాయం ప్రకారం హారతి పట్టి, నుదుటన బొట్టుపెట్టి, మెడలో పూలమాల వేసి ఆమెను ఆహ్వానించారు. అనంతరం ఆమెను ఆతిథ్యం ఇచ్చే హోటల్‌కు తీసుకువెళ్లారు. ఇప్పటికే మిస్‌వరల్డ్ సంస్థ సీఈవో, చైర్‌సర్పన్ మిస్ జూలియా ఎవెలిన్ మోర్లీ, మిస్‌వరల్డ్ ప్రతినిధి మిస్ కెర్రి హైదరాబాద్ చేరుకోగా.. ఆది, సోమవారాల్లో 120 దేశాల నుంచి పోటీదారులు, ప్రతినిధులు రానున్నారు. ప్రపంచ స్థాయి సదుపాయాలు, సాంకేతికత, నిపుణులైన వైద్యులు, ఉన్నత ప్రమాణాలతో వైద్య చికిత్సలను అందిస్తూ గుర్తింపు పొందిన తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ప్రపంచానికి పరిచయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి మార్గదర్శకాల మేరకు త్వరలో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల వేదికగా ఈ విషయాన్ని చాటిచెప్పేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఈ నెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ -2025 పోటీలు జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో 120 దేశాల ప్రతినిధులు పాల్గొనడమే కాకుండా 150పైగా దేశాల్లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఈ వేదిక ద్వారా మెడికల్ టూరిజంపై ప్రచారం చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా హెల్త్ టూరిస్టులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ మేరకు 16వ తేదీన తెలంగాణ మెడికల్ టూరిజంపై పరిచయ కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగా ఏర్పాట్లు చేస్తోంది. తక్కువ ఖర్చుతో అందిస్తున్న వైద్య్యసవలు, మెడికల్ టూరిజంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతిని తెలియజేసేలా హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో మెడికల్ టూరిజం ఈవెంట్‌ను నిర్వహించేందుకు కసరత్తు జరుగుతోంది.

సీఎస్ సమీక్ష

మిస్‌వరల్డ్ 2025 పోటీదారులు, ప్రతినిధులకు శంషాబాద్ విమానాశ్రయంతోపాటు హోటళ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎస్ కె.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మిస్‌వరల్డ్ పోటీల్లో పాల్గొనే పోటీదారులు, అతిథులు, ప్రతినిధుల కోసం సమగ్ర సమాచార బుక్‌లెట్‌లను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. వారు సందర్శించే ప్రదేశాలను యుద్ధ ప్రాతిపాదికన సుందరీకరించాలని ఆదేశించారు.

హెరిటేజ్ వాక్ ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

చార్మినార్: మదీనా, పత్తర్‌గట్టి, గుల్జర్ హౌస్, చార్మినార్, లాడ్ బజార్ గాజుల మార్కెట్ నుంచి చౌమొహల్లా ప్యాలెస్ వరకు మిస్ వరల్డ్ పోటీదారులు ఈనెల 13న హెరిటేజ్ వాక్ నిర్వహంచనున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఏర్పాట్లను పరిశీలించారు. చౌమోహల్లా ప్యాలెసలో వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. చార్మినార్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరిత మాట్లాడుతూ మదీనా నుంచి చార్మినార్ వరకు గాజుల షాపులను అందంగా తీర్చిదిద్దాలని వ్యాపారులకు సూచించామని, ఆయా మార్గాల్లో రోడ్లు, వీధి దీపాలు ఆధునికీకరిస్తున్నామని, ఎక్కడా చెత్త కనబడకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఓవైపు ఎండలు మరోవైపు పిడుగులు...

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ స్పందించారు. ఒకవైపు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని కూర్మనాథ్ వివరించారు. అదే సమయంలో, రాబోయే రెండు రోజులు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కూడా అధికంగా నమోదయ్యే సూచనలు ఉన్నాయని, కొన్ని చోట్ల 41.5 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ఆదివారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని ఆయన సూచించారు. నేటి ఉష్ణోగ్రతల వివరాలను వెల్లడిస్తూ, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో అత్యధికంగా 42.8 డిగ్రీల సెల్సియస్, ప్రకాశం జిల్లా బొట్లగూడూరులో 41.5 డిగ్రీలు, పల్నాడు జిల్లా క్రోసూరులో 41 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కూర్మనాథ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎండ తీవ్రత నుంచి, అలాగే పిడుగుల బారి నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

మోదీ మద్దతు, వ్యాఖ్యలతో రాష్ట్రానికి భరోసా ..!

(మొదటి పేజీ తరువాయి)

మూడేళ్లలో అమరావతిలో నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు కూడా జరపాలని సూచించారు. ఇక అంతా మీ చేతుల్లోనే ఉందంటూ మంత్రి నారాయణకు సీఎం చంద్రబాబు లక్ష్యాన్ని నిర్దేశించారు. "అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతమైంది. అమరావతి ఆవశ్యకతను వివరించేందుకే ప్రధాని చేతుల మీదుగా పనులు పునఃప్రారంభించాం. అమరావతి ఒక నగరం కాదు... ఒక శక్తిగా మారుతుందన్న ప్రధాని మాటలు స్ఫూర్తిని నింపాయి. రాష్ట్ర వృద్ధి రేటుకు అమరావతి కేంద్రంగా ఉంటుందని ప్రధాని చేసిన వ్యాఖ్యలు భవిష్యత్ రాజధానిని ఆవిష్కరించాయి. నిన్నటి సభతో అమరావతి రాజధానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. దేశానికి అమరావతి రోల్ మోడల్‌గా రూపొందుతుందని ప్రధాని అనడం రాష్ట్రానికి గర్వ కారణం. ప్రధాని మోదీ ప్రసంగం ప్రజల పట్ల ఉన్న అభిమానానికి, రాష్ట్రాభివృద్ధిపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచింది. మంత్రులు, నేతలకు అప్పగించిన పనులను బాధ్యతగా వ్యవహరించి బ్రహ్మాండంగా పని చేశారు. లక్షల మంది ప్రజలు పోటెత్తినా ఎక్కడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నాం. అన్ని ప్రాంతాల ప్రజల భాగస్వామ్యంతో ఉత్సాహంగా, పాజిటివ్ దృక్పథంతో కార్యక్రమం జరిగింది. సభ నిర్వహణకు సమస్త ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేసింది" అని చంద్రబాబు అభినందించారు మంత్రులు స్పందిస్తూ.. రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమంపై అన్ని వర్గాల ప్రజల్లో సానుకూలత వ్యక్తమైందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రులు పార్థసారధి, సత్యకుమార్, నాదెండ్ల మనోహర్, నారాయణ సీఎంతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

రైతుల కష్టాలు పట్టవా?

(మొదటి పేజీ తరువాయి)

మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా?

చంద్రబాబు గారూ... మిర్చి విషయంలో కూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా? ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాభాలో 60శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారితీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? వెంటనే ప్రభుత్వం తరపున మార్కెట్లో జోక్యం చేసుకోవాలని, కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ జగన్ స్పష్టం చేశారు.

కుల గణన కాదు.. కులాల సర్వే చేశారు

(మొదటి పేజీ తరువాయి)

జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టనుందని తెలిపారు. ప్రతి వ్యక్తి దగ్గరికి, ప్రతి ఇంటికి వెళ్లి పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశ అభివృద్ధిని వేగవంతం చేయడంలో రోడ్లు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, టెలీ కమ్యూనికేషన్ రంగాల అభివృద్ధి కీలకమని పేర్కొన్నారు. దేశంలోని 90 శాతం జిల్లాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం రూ.లక్షల కోట్లను ఖర్చు చేస్తోందని వివరించారు.

%వాజ్‌పేయి హయాంలో ప్రారంభమైన స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టుల ప్రేరణతో మోదీ ప్రభుత్వం అనేక రాష్ట్ర రాజధానులను, జిల్లా కేంద్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తోందన్నారు. అప్పట్లో స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టుల విధానాన్ని కొన్ని పార్టీలు హేళన చేశాయని తెలిపారు. తెలంగాణలో 2014లో 2,500 కి.మీ. పొడవైన జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కి.మీ.కు పెరిగాయని వెల్లడించారు. పదేళ్లలో రూ.1,25,485 కోట్లను జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టుల కింద తెలంగాణలో 4,500 కోట్లతో 136 కి.మీ. మేర పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారంరాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. ఇందులో రూ.4,590 కోట్లతో 138 కి.మీ. మేర చేపట్టిన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, రూ.826 కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులకు భూమి పూజ కార్యక్రమాలు ఉంటాయని కిషన్‌రెడ్డి వివరించారు.

అధికారులబాధ్యతారాహిత్యం?

అమరావతి మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- సింహాచలం ఆలయంలో చందనోత్సవం నాడు గోడ కూలిన ప్రమాదంలో ఏడుగురు భక్తులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం విచారణ నిమిత్తం ఐఏఎస్ అధికారి సురేశ్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని నియమించగా, ఆ కమిటీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్, దేవాదాయ శాఖ, కాంట్రాక్టర్ ఈ దుర్ఘటనకు బాధ్యులేనని ప్రాథమిక విచారణలో తేలినట్లు తెలుస్తోంది. కింది నుండి పైవరకూ సంబంధిత శాఖల అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు సమాచారం. తప్పును ఒకరిపై మరొకరు తోసుకుంటూ బాధ్యత లేదని తప్పించుకునేలా వాదనలు వినిపిస్తున్నట్లు కమిటీ గుర్తించింది. ప్రధానంగా మొదటి నుంచి ఇప్పటి వరకూ చేసిన ఏ పనికీ సరైన అనుమతులు లేవని విచారణలో వెల్లడైంది. తాత్కాలిక గోడ నిర్మాణం ఎందుకు చేపట్టారు? ఎవరు అనుమతి ఇచ్చారు? ఎవరు పర్యవేక్షించారు? అనే విషయాలకు స్పష్టమైన సమాధానం అధికారులు విచారణ అధికారుల ముందు చెప్పలేకపోయారు. అంతే కాకుండా మూడు అంతస్తులు నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ విషయంలోనూ ఎవరి అనుమతులు లేకుండానే ప్రాథమిక పనులు చేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా కనబడుతోంది. ఇంకో విషయం ఏమిటంటే అక్కడ తాత్కాలిక గోడ నిర్మాణాన్ని పర్యవేక్షించిన ఇంజినీరింగ్ అధికారి ఎవరూ లేకపోవడం, ఆమోదం కూడా లేకపోవడంతో పునాదులు లేకుండానే కాంట్రాక్టర్ గోడ నిర్మించుకుంటూ వెళ్లారు. ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదు. వివిధ శాఖల అధికారులు దాటవేత ధోరణిలో చెప్పిన సమాధానాలు అన్నీ విచారణ కమిటీ నమోదు చేసింది. కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందిన తర్వాత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించండి

- జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

కర్నూలు, ప్రతినిధి మే 03: (రిపబ్లిక్ న్యూస్): శ్రీశైలం దర్శనానంతరం తిరిగి వస్తూ నంద్యాల జిల్లా బైర్లూటి సమీపంలో ప్రమాదానికి గురై గాయపడిన బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆసుపత్రి అధికారులను ఆదేశించారు.ఆదోని పట్టణ వాసులు శ్రీశైలం దర్శనానంతరం తిరిగి వస్తూ నంద్యాల జిల్లా బైర్లూటి సమీపంలో ప్రమాదానికి గురై గాయపడి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ పరామర్శించారు.పురుషుల మరియు స్త్రీల వార్డులలో చికిత్స పొందుతున్న వారి దగ్గరకు వెళ్ళి జిల్లా కలెక్టర్ వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాధితులకు ధైర్యం చెప్పారు..గాయపడ్డ వారందరికీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను కలెక్టర్ కు వివరించారు..జిల్లా కలెక్టర్ ఆసుపత్రి పర్యటనలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగస్వామి , జిల్లా అధ్యక్షుడు వీరన్న పాల్గొన్నారు.

ఈనెల 05 వ తేదీ (సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం...

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు ప్రతినిధి మే 03 (రిపబ్లిక్ న్యూస్)

ఈనెల 05 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

13 నుండి రాష్ట్రస్థాయి ఉషూ పోటీలు

కర్నూలు ప్రతినిధి మే 3 (రిపబ్లిక్ న్యూస్): జిల్లా ఉషూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13 మరియు14వ తేదీలలో శ్రీ టి జి లక్ష్మీ వెంకటేష్ కళ్యాణ మండపం బి క్యాంపు కర్నూలు లో నిర్వహించే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, ఉషూ పోటీలకు సంబంధించిన లోగోను రాజ్యసభ మాజీ సభ్యులు శ్రీ టి జి వెంకటేష్ లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించే వాటిల్లో కర్నూలు జిల్లా ముందుంటుందని అందులో భాగంగా ఈ నెల 13 14 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు తమ వంతు సహకారాలు ఉంటాయని తెలియజేశారు, జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పోటీలు టీజీవి టీజీవి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం అసోసియేషన్ కార్యదర్శి జి శ్రీనివాసులు జిల్లా తైకొండు సంఘం ప్రతినిధులు సతీష్ కుమార్ వీరేష్ బాబు మాస్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

నిస్వార్థ సేవలకు గుర్తింపు ఉంటుంది

డాక్టర్ చంద్రశేఖర్ వైద్యునిగా అందించిన సేవలే వైస్ ఛాన్స్ లర్ ను చేశాయి.. -జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా...

కర్నూలు, ప్రతినిధి మే 03:(రిపబ్లిక్ న్యూస్)

-కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కార్డియాలజీ విభాగపు అధిపతి డాక్టర్ చంద్రశేఖర్ అందించిన వైద్య సేవలు ఆయనను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ను చేశాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.జి. జి. హెచ్ సూపర్ స్పెషాలిటీ కార్డియాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియమించిన సందర్భంగాశనివారం కార్డియాలజీ విభాగపు సమావేశ మందిరంలో నిర్వహించిన సన్మాన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... డాక్టర్ చంద్రశేఖర్ వైద్యులుగా జిల్లా ఆసుపత్రిలో పనిచేయడం అందరి మన్ననలు పొందడం వలన పదవీ విరమణ తర్వాత కూడా కార్డియాలజీ విభాగానికి అధిపతిగా కొనసాగిస్తూ ఉండడం , ఇక్కడే పనిచేస్తూ ఉండడం వలన ఆయన ఈ రోజు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి వైస్ ఛాన్సలర్ నియమింపబడ్డారని తెలిపారు. ఆయనను వైస్ ఛాన్స్ లర్ గా ఎన్నుకోవడం గొప్ప విషయం అని కలెక్టర్ తెలిపారు. మనం చేసే సేవలే మనకి గుర్తింపుని తీసుకు వస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి రాయలసీమ నుండి వైస్ ఛాన్స్ లర్ ఎన్నుకోబడ్డ మొట్ట మొదటి వ్యక్తి డాక్టర్ చంద్రశేఖర్ అని తెలిపారు. మన డాక్టర్ వైస్ ఛాన్సలర్ నియమింపబడడం వలన కర్నూలు మెడికల్ కాలేజీ కి మరియు జిల్లా ఆసుపత్రికి మరింత మంచి జరుగుతుందని , అదనంగా సౌకర్యాలు వచ్చే అవకాశం పుష్కలంగా ఉంటాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా పత్ర లోనే ఇంటర్మీడియట్ చదివాను, ఇక్కడే మెడికల్ కాలేజీ లో చేరానని తెలిపారు. వివిధ కోర్సుల అనంతరం కార్డియాలజీ విభాగంలో దాదాపు 20 సంవత్సరాల సేవలు చేస్తూ విభాగాన్ని అభివృద్ధి చేశానని, హాస్పిటల్ సూపరింటెండెంట్ గా కూడా పనిచేశానని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలు, నాయకుల ఆశీర్వాదంతో ఈరోజు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా నియమింపబడ్డానని అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని

తెలిపారు. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నన్ను గుర్తించి నాకు ఛాన్సలర్ గా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు. రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 19 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉన్నాయని, అన్నింటిని సందర్శించిన తరువాత కార్యాచరణ సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. కర్నూలు మెడికల్ కాలేజ్ మరియు ఆసుపత్రి అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సమయంలో అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ డాక్టర్ చంద్రశేఖర్ సేవల ను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.

పందులను నగరానికి దూరంగా పోషించాలి

- పెంపకపుదారులతో నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు - జిల్లా మానిటరింగ్ కమిటీ రెండో సమావేశం

కర్నూలు ప్రతినిధి మే03(రిపబ్లిక్ న్యూస్)

రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన ఉత్తర్వులు, రాష్ట్ర ప్రభుత్వ జీవో సంఖ్య 323 ప్రకారం పందులను నగర పరిధిలో పోషించేందుకు వీల్లేదని, వాటిని నగరానికి 5 కిలోమీటర్ల దూరంలో పోషించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు యజమానులకు స్పష్టం చేశారు. శనివారం పందుల పెంపకపుదారులతో స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ మందిరంలో జిల్లా మానిటరింగ్ కమిటీ కన్వీనర్, నగరపాలక కమిషనర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో పందులను పోషించడం వల్ల పర్యావరణానికి హాని చేస్తాయని, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తాయని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని నగరానికి దూరంగా పందులను పోషించేలా చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు, రాష్ట్ర ప్రభుత్వ జీవో 323 మార్గదర్శకాలను అమలు పరిచేందుకు జిల్లా కలెక్టర్ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్లూరు మండలం బస్తిపాడు గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 362 లేదా 552 నందు 4.15 ఎకరాల స్థలం కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆ భూమిలను పందుల పెంపకపుదారులు పరిశీలించి ఏదైనా ఒక స్థలం ఎంపిక చేయాలని కోరారు. అనంతరం అందులో సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, నగరంలోని పెంకపుదారులు పందులను అక్కడికి తరలించాలని కోరారు. పందుల పెంపకపుదారులకు ఆ వృత్తిని వదిలిస్తే ఇంకా మంచిదని, వారికి ప్రత్యామ్నాయంగా మెరుగైన స్వయం ఉపాధి అవకాశాలకు, ప్రభుత్వ పథకాల సబ్సిడీలు వర్తింపజేసేందుకు కృషి చేస్తామని కమిషనర్ వెల్లడించారు.కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ కలెక్టర్ జి.శ్రీనివాస్, అదనపు జిల్లా వైద్య %ఆ ఆరోగ్య అధికారి యల్.భాస్కర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.నాగశివలీల, పంచాయతీరాజ్ శాఖ డియల్‌పిఓ టి.లక్ష్మి, కర్నూలు రూరల్ తహశీల్దార్ ఏ.వి. రమేష్ బాబు, కర్నూలు రెవెన్యూ డివిజనల్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వేణుగోపాల్ రావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ ఎం. కృష్ణ, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ యస్.గంగిరెడ్డి, గూడూరు నగర పంచాయతీ కమిషనర్ ఏ.వి. రమేష్ బాబు, నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి.మల్లన్న, టు టౌన్ ఎస్ఐ బి.మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

అవుకు చెన్నకేశవ స్వామి ఆలయాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

అవుకు మే 03, రిపబ్లిక్ న్యూస్

అవుకు పట్టణంలోని పురాతన శ్రీ భూదేవి సమేత చెన్నకేశవస్వామి.. ఆలయాన్ని అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు. నేడు దేవాలయ అభివృద్ధిపై మంత్రి చెన్నకేశవ స్వామి ఆలయంలో ఎండోమెంట్, పోలీస్ అధికారులతో %ఆ రైతు సంఘంతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చెన్నకేశవ స్వామి ధూప దీప నైవేద్యాలకు తన సొంత నిధులు వెచ్చించి నిర్వహిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇక నుంచి తిరునాళ్ళ ఉత్సవాలను దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కంటే.. అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. అవుకు చెన్నకేశవ ఆలయాన్ని పూర్తిగా ప్రక్షాళన చేస్తామని మంత్రి తెలిపారు..

అలాగే ప్రత్యేకంగా ఆలయానికి ఒక నూతన కమిటీని నియమిస్తామన్నారు.. ఆలయ మాన్య భూములపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఆలయంలోని సమస్యలను గుర్తించి అభివృద్ధి చేసి తీరుతామన్నారు. ప్రజలు ఎవరైనా పెళ్లిళ్లు చేసుకునేందుకు వీలుగా షెడ్డు, ఒక హాల్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించి అభివృద్ధి చేస్తామన్నారు... ఈ నెల 9 వ తారీఖు నుండి మొదలై 16వ తేదీ వరకు జరిగే శ్రీ భూలక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు.. అవుకు

చరిత్రలో జరగని విధంగా అంగరంగ వైభవంగా జరిగేందుకు నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ జిల్లా అధికారులు, సీఐ మంజునాథ్ రెడ్డి, ఎస్ఐ రాజారెడ్డి, అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, చల్లా విజయ భాస్కర్ రెడ్డి, పట్టణ టిడిపి నాయకులు వెంకటరమణ నాయక్, అరవింద్ నాయక్, తిక్కన్న, దండెల రమణ, బజెట్టి శ్రీరాములు, బత్తిన మద్దిలేటి గౌడ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు బీసీ అభిమానులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఉచిత ఆన్ లైన్ శిక్షణా తరగతుల పోస్టర్ ని ఆవిష్కరించిన ఎం.పి

కర్నూలు ప్రతినిధి మే 03(రిపబ్లిక్ న్యూస్)

డీఎస్సీ అభ్యర్థులు ఉచిత ఆన్ లైన్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు సూచించారు.. ఎం.పి నాగరాజు సహకారంతో జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు మరియు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కర్నూలు పార్లమెంట్ పరిధిలో ని డీఎస్సీ 2025 ఎస్జీటీ అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ శిక్షణా తరగతుల కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ రంజిత్ బాషాతో కలిసి ఎం.పి ఆవిష్కరించారు%ఆ% ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్టర్ చేసుకున్న 500 మంది అభ్యర్థులకు మాత్రమే ఉచిత శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందని, ఈ నెల 7 వ తేది లోపల ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.. రిజిస్ట్రేషన్ కోసం 9292207601 అనే ఫోన్ నెంబర్ కి వాట్సప్ ద్వారా తమ పేరు , అడ్రస్ వివరాలతో పాటు ఆధార్ కార్డు, డీఈడీ సర్టిఫికేట్ కాపీలను పంపాలన్నారు.. ఇక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్య మంత్రి చంద్రబాబు డి.ఎస్.సి ఫైల్ పై తొలి సంతకం చేసి ఇచ్చిన మాట ప్రకారం మెగా డి.ఎస్.సి నోటిఫికేషన్ విడుదల చేయడమైనదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో కర్నూలు జిల్లాలో టీచర్ల కొరత అధికంగా ఉండి విద్యార్థుల అభివృద్ధి కి తీవ్ర ఆటంకంగా ఉండెదని, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కర్నూలు జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ చూపి అత్యధిక టీచర్ పోస్టులను కేటాయించారని, అందులో 1680 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులను కేటాయించారని తెలియచేసారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలోని అభ్యర్థులు కోచింగ్ కొరకు అనేక వ్యయ ప్రయాసలకు గురి అవుతున్న విషయం ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రం లో ఉత్తమ కోచింగ్ ఇనిస్టిట్యూట్ ఏస్ పబ్లికేషన్స్ వారితో మాట్లాడి కర్నూలు పార్లమెంట్ పరిధిలో ని అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ కోచింగ్ అందిస్తామని ఎం.పి తెలిపారు%ఆ% ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్, సెట్కూరు సి.ఈ.ఓ వేణు గోపాల్, ఎంప్లాయిమెంట్ అధికారి సోమ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మే 12 న కాకినాడలో జరగనున్న మాలల మహారణభేరిని విజయవంతం చెయ్యండి

చిత్తూర్ జిల్లా ప్రతినిధి 3 మే 2025 (రిపబ్లిక్ న్యూస్): ఈ మే నెల 12 వ తేదీ కాకినాడా, పి. వి. రావు సభా ప్రాంగణం, మ్యాక్లారిన హైస్కూల్ గ్రౌండ్, లో జరగనున్న మాలల మహారణభేరి సభని విజవంతం చెయ్యాలంటూ మాల సంఘ నాయకులు దిగువ మాసాపల్లి సుబ్రహ్మణ్యం, తుమ్మిందపాళ్యం బాబు, మాల మహానాడు నాయకులు వల్లతూర్ ఉదయ్, ముట్టుకూర్ రవి, బాలన్ కోరారు, మాల సంఘ నాయకులు రిపబ్లిక్ మీడియా తో మాట్లాడుతూ "రాజకీయ పార్టీల తమ ఓటు బ్యాంకు రాజకీయాలకు ఎస్సీలను బలి చేసేందుకు ఎస్సీ వర్గీకరణ చేయాలనే కొన్ని పార్టీల ఉద్దేశాన్ని ముందుగానే గ్రహించి, మాల మహానాడు ను స్థాపించి, వర్గీకరణ పై ఆలు పెరగని పోరాటం చేసి, "సుప్రీంకోర్టులో ఐదుగురు బెంచ్ అత్యున్నత న్యాయస్థానం ద్వారా వర్గీకరణ తప్పు అని తీర్పు ఇప్పించిన 'మన ప్రియతమ నేత స్వర్గీయ పి.వి.రావు గారి జయంతి మే నెల 12వ తేదీన మాలల మహా రణభేరి సభగా కాకినాడ మెక్లారిన్ హై స్కూల్ గ్రౌండ్ నందు జరరుతుందంటూ " ' మాలల్ని అనగదొక్కేందుకు తప్పుడు లెక్కలతో మరొకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణను తెరపైకి తెచ్చి, దొడ్డి దారిన ఆర్డినన్స తీసుకురావడాన్ని మనము తిప్పి కొట్టవలసి అవసరం ఎంతైనా ఉంది అన్నారు,! ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా మాలలు వేలాదిగా తరలివచ్చి మాల జాతి ఉనికిని, సమాజానికి చాటి చెప్పాలని "చలో కాకినాడ " కు ఎక్కువ సంఖ్యలో తరలి రావాలని కోరారు!!"

ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంవేడుకలు నిర్వహించిన టిడిపి నేతలు

కాకినాడ ప్రతినిధి మే 3 రిపబ్లిక్ న్యూస్

ప్రాథమిక హక్కుల్లో ఒకటైన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని (వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే) నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగా స్థానిక టిడిపి కార్యాలయంలో పత్రిక స్వేచ్ఛ దినోత్సవం వేడుకలు నిర్వహించుకున్నామని మీడియా సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట, గండేపల్లి టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మీడియా, సోషల్ మీడియా కి సేవలు అందిస్తున్న పాత్రికేయులు మండపాక అప్పన్న దొరను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక హక్కుల్లో ఒకటైన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. నిష్పక్షపాతంగా వార్తలు అందించే జర్నలిస్టులను గౌరవించడంతోపాటు పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలియజేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.మీడియాను ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా పేర్కొంటారు. కచ్చితమైన సమాచారాన్ని నిర్భయంగా అందించడం దీని విధి. ఈ కారణంగానే ప్రభుత్వాలు, సంస్థలు, వివిధ వ్యక్తులు మీడియాపై ఆంక్షలు విధించి.. పత్రికా స్వేచ్ఛకు ఆటంకం కలిగిస్తున్నారు. పత్రికా సంస్థలు, విలేకరులపై భౌతికదాడులకు సైతం పాల్పడుతున్నారు. వీటన్నిటిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, గండేపల్లి క్లస్టర్ ఇంచార్జి బొల్లం రెడ్డి రామకృష్ణ, మల్లిసాల సర్పంచ్ సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి కాజా, జగ్గంపేట టౌన్ తెలుగు యువత అధ్యక్షులు కొండ్రోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య కేసులోముగ్గురు నిందితులు అరెస్ట్

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 3)

కర్నూలు జిల్లాలో సంచలనం రేపిన చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపిఎస్ . కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలతో పోలీసులకు అందిన సమాచారం మేరకు కేసు దర్యాప్తు అధికారి కర్నూలు అడిషనల్ ఎస్పీ జి హుస్సేన్ పీరా నేతృత్వంలో పత్తికొండ డిఎస్పిబి.వెంకటరామయ్య, అలూరు సిఐ రవి శంకర్ రెడ్డి హ్సొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ తో కలిసి హత్య తో సంబంధం కలిగిన ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. శుక్రవారం అలూరు పోలీస్ స్టేషన్లో పత్తికొండ డిఎస్పి బి వెంకటరామయ్య అలూరు సీఐ రవిశంకర్ రెడ్డి ఎస్సై దిలీప్ కుమార్ తో కలిసి కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ దర్యాప్తు అధికారి జి హుస్సేన్ పీరా వెల్లడించిన సమాచారం ప్రకారం కర్నూలు, అనంతపురం జిల్లాల సరిహద్దు ప్రాంతం గుంతకల్ రైల్వే బ్రిడ్జి కింద ఎమ్మార్పీఎస్ నేత అలూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి లక్ష్మీనారాయణ హత్య కేసును పోలీసులు చేదించారు. నేరపూరిత కుట్రకు పాల్పడ్ అనుకున్న పథకం ప్రకారం గుంతకల్లు శివారులో టిప్పర్ తో ఢీకొట్టి లక్ష్మీనారాయణ ను హత్య చేసిన కేసులో ముగ్గురు ముద్దాయిలను పోలీసులకు రాబడిన సమాచారం మేరకు నక్కన దొడ్డి వద్ద ఎన్ హెచ్-67 రహదారిపై నిర్మాణంలో ఉన్న టోల్ గేట్ వద్ద శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో అరెస్టు చేశారు. సంచలనం రేపిన చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య కేసు కు సంబంధించి అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించి ముద్దాయిలను మీడియాకు చూపించారు. హత్యకు గల కారణాలు దారి తీసిన పరిస్థితులను ఆడిషనల్ ఎస్పీ మీడియాకు వివరిస్తూ గుంతకల్లుకు చెందిన పెద్దన్న, గౌసియా. రాజేష్ లు ముఖ్య పాత్ర పోషించి తమ అనుచరులతో కలిసి లక్ష్మీనారాయణ ను హత్య చేసినట్లు తెలిపారు. ఈ హత్య కేసులో పదిమంది ముద్దాయిలు పాల్గొని నేరం చేసినట్లుగా దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. పోలీసుల దర్యాప్తులో గుంతకల్లు పట్టణానికి చెందిన కే పెద్దన్న, పూనుగొండ్ల రాజేష్, బేపర్ గౌసియా, బోయ మేకల శ్రీనివాసులు, పై టీ చెరువు గ్రామానికి చెందిన బోయ గోవిందు, బోయ రాము, వడ్డే నవీన్, ధర్మ, మనోహర్, గుంతకల్ టౌన్ కు చెందిన కత్రిమల సౌభాగ్య ముద్దాయిలుగా తేలిందని పేర్కొన్నారు.

ప్రథమ ఫిర్యాదులో కనపరచిన వైకుంతం ప్రసాద్, వైకుంతం మల్లికార్జున, అరికెర మల్లేష్, చికెన్ రామాంజనేయులు పై దర్యాప్తులో ఎటువంటి ఆధారాలు ఇప్పటివరకు లభించలేదని తెలిపారు. హత్య వివరాలను వివరిస్తూ హతుడు లక్ష్మీనారాయణకు కేసులో ముద్దాయిలైన పెద్దన్న రాజేష్ గౌసియాలకు మధ్యగుంతకల్లు రోడ్డు లోని గాయత్రి ఫంక్షన్ హాల్ నందు గల ఒక ఎకరా 10 సెంట్ల ఇళ్ల స్థలాల భూమి, సిద్ధార్థ కాలనీలో 9 ఎకరాల దేవాదాయ భూమి, పెద్దన్నకు సంబంధించిన ఎనిమిది ఎకరాల భూవివాదం కారణమన్నారు. దీనితోపాటే ముద్దాయిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయిస్తున్నాడని, కొనకొండ్లకు సంబంధించిన ఇద్దరు వ్యక్తుల మధ్య అక్రమ సంబంధానికి సంబంధించిన వ్యవహారము కారణాలుగా పేర్కొంటూ గత నాలుగు నెలల క్రితం మృతుడు బహిరంగంగా ముద్దాయిలను దూషించాడని దీంతో కక్ష పెంచుకున్న ముద్దాయిలు చిప్పగిరి లక్ష్మీనారాయణ ను అంతమొందించాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం హత్య చేసినట్లు వివరించారు. కక్ష పెంచుకొని ఎలాగైనా చిప్పగిరి లక్ష్మీనారాయణను అంతమొందించాలనే ఉద్దేశంతో రెండు నెలల క్రితం గుంతకల్లుకు చెందిన పెద్దన్న, రాజేష్, గౌసియా ముగ్గురు టిప్పర్ ను కొని పైన తెలిపిన ముద్దాయిలు అందరూ. 27.04.25 న ఉదయం ప్రధాన ముద్దాయి పెద్దన్న ఇంటి వద్ద సమావేశమై ఎవరెవరు హత్యలో ఏ విధంగా పాల్గొనాలో పథకము రచించి అనుకొన్న పథకము ప్రకారము పై ముద్దాయిలలో రాజేష్ మృతుడు చిప్పగిరి లక్ష్మీనారాయణను అనుసరిస్తూ రాగా అప్పటికే మేకల శ్రీనివాసులు మరియు ధర్మలు టిప్పర్ తో రైల్వే బ్రిడ్జ్ వద్ద వేచివుండగా, ముద్దాయి రాము మార్గమధ్యములో వుంటూ మృతుడు చిప్పగిరి లక్ష్మి నారాయణ కదలికలు టిప్పర్ డ్రైవర్ అయిన మేకల శ్రీనివాసులుకు ఫోన్లో ఇవ్వగా, మిగిలిన ముద్దాయిలు అందరూ పెద్దన్న తో కలసి నేరస్థలములో ఉండగా, మృతుడు తన ఇన్నోవా కారులో రైల్వే బ్రిడ్జ్ వద్ద గల స్పీడ్ బ్రేకర్ వద్దకు రాగానే మేకల శ్రీనివాసులు టిప్పర్ ను అతివేగంగా నడుపుకొంటూ మృతుడిని చంపాలనే ఉద్దేశ్యముతో టిప్పర్ తో గుద్దగా మృతుని కారు రోడ్డుకు ప్రక్కన పడగా, అప్పటికే అక్కడ వేచివున్న ముద్దాయి పెద్దన్న తనువెంట తెచ్చుకొన్న వేటకొడవలితో పిడి తిప్పి, వడ్డే నవీన్ తన వెంట తెచ్చుకొన్న ఇనుప రాడ్ తో కారు పగులగొట్టగా, వడ్డే నవీన్ ఇనుప రాడ్ తో మృతుని తలపైన కొట్టగా అప్పుడు పెద్దన్న తన చేతిలోని కొడవలితో మృతిని తలపై నరకగా, మిగిలిన ముద్దాయిలు చుట్టుప్రక్కల ఎవరు రాకుండా, జాగ్రత్త వహించి లక్ష్మి నారాయణ మరణించాడని నిర్ధారించుకున్న తర్వాత ఆ ముద్దాయిలు అందరూ అక్కడనుండి పారిపోయినారు. ఈ కేసు లో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేశామని వీరితోపాటు ఇంకా కొంతమంది ముద్దాయి లను అరెస్ట్ చేయాల్సి ఉందని, ఈ కేసు నందు ప్రథమ సమాచార నివేదిక లో పేర్కొన్న ముద్దాయిలపై మాకు ఎటువంటి ఆధారాలు ఇప్పటివరకు లభించలేదు అని, ఈ హత్య కేసులో లోతైన దర్యాప్తు చేసి ఎవరు ఉన్నా కూడా ఖచ్చితంగా శిక్ష పడేలా చర్యలు తీసుకొంటామని దర్యాప్తు అధికారి అడిషనల్ ఎస్పి జి హుస్సేన్ పీరా తెలిపారు.

హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

ఎంతో చాకచక్యంగా కేసును చేధించిన పోలీసులు

కాకినాడ జిల్లా ప్రతినిధి, మే3 (రిపబ్లిక్ న్యూస్): మార్చి 30వ తేదిన గాయాలతో హై వే పక్కన పడి ఉన్న మృతదేహం మిస్టరీని ఛేదించి పోలీసులు శనివారం ముగ్గురు నిందితులను అరెస్టు చేశారని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసు వివరాలను వెల్లడించారు. గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో కత్తిపూడి నుండి కాకినాడ వెళుతున్న చేబ్రోలు హైవే బైపాస్ పక్కన కల్వర్టు వద్ద పంట బోధిలో గుర్తు తెలియని సుమారుగా 35-40 సంవత్సరాల వయసు గల పురుషుడి మృతదేహం మార్చి 30వ తేదిన గాయాలతో కనిపించింది. ఈ మేరకు చేబ్రోలు వీఆర్వో ఇచిన్న ఫిర్యాదు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సర్కిల్ ఎస్ఐలు, సిబ్బందితో నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పడి సరిహద్దు రాష్ట్రాలు మిస్సింగ్ కేసుల డేటా హైవే సీసీ కెమెరా ఫుటేజ్ టోల్ ప్లాజా సెల్ టవర్ సమాచారం ఆధారంగా దర్యాప్తు కొనసాగించారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పోలీస్ స్టేషన్ నమోదైన మిస్సింగ్ కేసు పరిశీలించగా మృతదేహం ధర్మవరం ప్రాంతానికి చెందిన తంగిళ్ళ లావరాజుగా పోలీసులు గుర్తించారు. మృతుడి భార్య శ్యామల భర్త బంధువైన మోహన్ కుమార్‌తో అక్రమ సంబంధానికి భర్త అడ్డంకిగా భావించి పథకం ప్రకారం మోహన్ కుమార్ స్నేహితుడు గంగాధరతో కలిసి ముగ్గురు కలిసి 28 ఫిబ్రవరి 2025న రాత్రి లావరాజును హత్య చేసి సెవెన్ సీబ్రల్ హైవే వద్ద పడవేసినట్లు దర్యాప్తులో తేలింది. శనివారం ఏ1 తంగిళ్ళ శ్యామల, పద్మశాలి, ఏ3 బల్ల గంగాధర్ రావు, ఏ26 దేవాంగుల అను ముగ్గురు నిందితులను రిమాండ్ రిపోర్టు ద్వారా కోర్టు నందు హాజరపరుస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ హత్య కేసు విజయవంతంగా ఛేదించిన పిఠాపురం సర్కిల్ పోలీస్ సిబ్బంది, ఇతర సిబ్బంది కాకినాడ జిల్లా పోలీస్ అధికారి బిందు మాధవ్ అభినందించారు.

బీసీ సంక్షేమ సంఘం నాయకుని జన్మదిన వేడుకలు

జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 03 (రిపబ్లిక్ న్యూస్) జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జగిత్యాల జిల్లా ముద్దుబిడ్డ మునిపట్ల లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కొక్కు గంగాధర్, తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం బాగా అభివృద్ధి చెందుతుంది.

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

హిందూపురంలో 85వ వాసవి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి టి.జి భరత్

రెండున్నర కేజీల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి బంగారు విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి

హిందూపురం ప్రతినిధి మే 03 (రిపబ్లిక్ న్యూస్)

హిందూపురం నియోజకవర్గాన్ని తమ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేయనుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. హిందూపురంలో నిర్వహించిన 85వ వాసవి మాత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులతో కలిసి ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో రెండున్నర కేజీల బంగారంతో తయారుచేసిన వాసవి కన్యకా పరమేశ్వరి మాతా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. రెండున్నర కేజీల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి బంగారు విగ్రహం రూ.3 కోట్లు ఖర్చు చేసి తయారు చేయడం చాలా సంతోషకరమన్నారు. విగ్రహం తయారుచేసేందుకు సహకరించిన దాతలందరినీ ఆయన అభినందించారు. ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని మంత్రి టి.జి భరత్ చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఆర్యవైశ్యులంటే ప్రత్యేక అభిమానం అని చెప్పారు. వాసవి అమ్మవారి ఆత్మార్పణ రోజుని తమ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని ఆయన గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు కూడా తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అండగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందువరుసలోనే ఉంటారన్నారు. ప్రజలకు ఏదైనా ఆపద వస్తే సహాయం చేసేందుకు ఆర్యవైశ్యులు ముందుంటారన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయాల్లో కూడా ఆర్యవైశ్యులు రాణించాలని మంత్రి చెప్పారు. ఆర్యవైశ్యులకు ఎలాంటి సహకారం కావాలన్నా తాను ముందుంటానని హామీ ఇచ్చారు. దివంగత నాయకుడు రోశయ్య తర్వాత ఆర్యవైశ్యులకు పెద్ద దిక్కుగా తన తండ్రి టి.జి వెంకటేష్ ఉన్నారన్నారు. తిరుపతిలో సీతమ్మవారి ట్రస్టు భూములను కాపాడేందుకు టి.జి వెంకటేష్ ఎంతో కృషి చేశారన్నారు. తమ కుటుంబంపై ప్రేమ చూపిస్తున్న ఆర్యవైశ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎప్పటికీ ఆర్యవైశ్యుల ఆశీర్వాదాలు తమపై ఉండాలని ఆయన వారిని కోరారు. ఇక ప్రతి ఒక్కరూ గోసేవ చేయాలని టి.జి భరత్ చెప్పారు. గోమాత దీవెనల వలనే తాను ఈ స్థాయిలో ఉన్నానన్నారు.హిందూపురం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణ ఉండటం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. లేపాక్షికి సంబంధించిన భూముల సమస్య తీరి ఇక్కడకు భారీగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రి టి.జి భరత్ తెలిపారు. బెంగుళూరు విమానాశ్రయానికి దగ్గరగా ఈ ప్రాంతం ఉందని, తమ కూటమి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు పెద్ద ఎత్తున సహకారం అందివ్వడం వలన హిందూపురానికి పరిశ్రమలు తప్పకుండా వస్తాయన్నారు. కార్యక్రమంలో భాగంగా బంగారు విగ్రహం తయారుచేసేందుకు సహకరించిన దాతలను ఆయన సన్మానించారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, ఆర్యవైశ్య మహిళా మండలి రాష్ట్ర అధ్యక్షురాలు కొప్పారపు రజని, ఆర్యవైశ్య సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జె.పి.కె రాము, ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారుడు పోతుల సురేష్, ఆర్యవైశ్య నాయకులు రామ్ కుమార్, సిరిగుప్ప వెంకటేష్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షకు హాజరు విద్యార్థులకు బస్సు సౌకర్యం

యల్ దీప్తి సుజన ,ఇంచార్జి డిపో మేనేజరుఏ.పి.పి.టి.డి. : కర్నూలు-2



కర్నూలు ప్రతినిధి మే 3 (రిపబ్లిక్ న్యూస్)

04.05.2025 న మధ్యాహ్నం 02.00 గంటలకు జరుగు నీట్ పరీక్షకు హాజరగు విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం ఆంధ్ర ప్రదేశ్ ప్రజా రవాణా విభాగము కర్నూలు బస్ స్టేషన్ నుండి క్రింది సమయాలలో జగన్నాథ గట్టులో ఉన్న IIIT కాలేజికి బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం10.30, 11.15, 11.45,మధ్యాహ్నం 12.15 గంటలకుఅలాగే, పరీక్ష అనంతరం కూడా IIIT కాలేజి వద్ద సాయంత్రం 05.00 గంటలకు 04 బస్సులు కర్నూలు క్రొత్త బస్టాండు వరకు ఏర్పాటు చేయడమైనది. నీట్ పరీక్షలు వ్రాయబోవు విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా విభాగము కల్పిస్తున్న ఈ బస్సుల సౌకర్యం గురించి, మీ పత్రికలో ప్రచురించవలసిందిగా కోరడమైనది.

నందికొట్కూర్ లో ప్రపంచ పత్రికా దినోత్సవం

జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేసిన మున్సిపాలిటీ కమిషనర్..

నందికొట్కూరు మే 3 (రిపబ్లిక్ న్యూస్): నందికొట్కూరు పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం ప్రపంచ పత్రికా దినోత్సవ కార్యక్రమాన్ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పత్రికా స్వేచ్ఛ శక్తివంతమైన ఆయుధంగా తీర్చిదిద్దినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని పత్రికా స్వేచ్ఛను కాపాడడం అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ అన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే. శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి తుపాకుల రమేష్,కార్యవర్గ సభ్యులు భూపాల్,శివ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛకు పట్టం కట్టాలన్న స్ఫూర్తితో 1997 నుంచి మే 3న పత్రికా స్వేచ్ఛ అవార్డును ప్రధానం చేయడం కారణమన్నారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ప్రసార మాధ్యమాలు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల తోడుగా నిలువాలని తెలిపారు.పత్రికా స్వేచ్ఛ లోపించిన ప్రజాస్వామ్యం అసంపూర్ణమని కలం గళానికి స్వేచ్ఛ ఉన్నప్పుడే అది నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందు ఉంచగలదని అన్నారు.మున్సిపల్ కమిషనర్ బేబీ,మున్సిపల్ మేనేజర్ సుప్రూలత,డీఈ నాసిర్,ఆర్వో మధుబాబు పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేశారు.పత్రికా విలేకరులకు పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ టోపీలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు నాగేష్,పాత్రికేయులు జయరాజ్,జలీల్, ఆంజనేయులు,స్వామన్న, సుబ్బన్న,పరమేష్,రామకృష్ణ, స్వామన్న, శేషన్న, స్వాములు, రహంతుల్లా,అబ్దుల్లా,డాలు శేషు,ఉమర్ పాల్గొన్నారు.

నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ భద్రత.

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 3)

ఆదివారం మే 4న నీట్ యూజీ– 2025 పరీక్ష జరుగుతున్న సంధర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశాల మేరకు పకడ్బందీ భధ్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలో 16 పరీక్షా కేంద్రాల వద్ద నీట్ పరీక్ష కు 210 మంది పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు.నీట్ పరీక్షకు మొత్తం 4, 466 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో పరీక్ష జరుగుతుందని చెప్పారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీసు అధికారిని నియమించడం జరిగిందన్నారు.పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 BNSS సెక్షన్ విధించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. నీట్ పరీక్షకు వెళ్ళే అభ్యర్థులకు ట్రాఫిక్ వల్ల ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని , పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు.

ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కీలక అడుగులు!

ఆలూరు :: ప్రతినిధి మే 03(రిపబ్లిక్ న్యూస్)

ఆలూరు కర్నూల్ కలెక్టర్ రంజిత్ భాష ని శనివారం కలెక్టరేట్ లో ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ తెర్నేకల్ వెంకప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు 30 నిమిషాల పాటు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.ప్రధానంగా చర్చించిన అంశాలు:1. పందికోన రిజర్వాయర్ కోసం అవసరమైన 250 కోట్లు, (ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో)2. త్రాగునీటి సమస్యలు (జల జీవన్, అమృతధార పథకాల ద్వారా)3. పంచాయతీ నిధుల సక్రమ వినియోగం4. గ్రామ రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ5. క్రమశిక్షణ రాజకీయాల ద్వారా అభివృద్ధి లక్ష్యంకలెక్టర్ రంజిత్ భాష ని ఆలూరు నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం కాబట్టి ప్రత్యేక దృష్టి చూపాలని కోరారు.అలానే శ్రీ తెర్నేకల్ వెంకప్ప గత వారం డిప్యూటీ సీఎం ఆఫీస్ అధికారులతో విజయవాడలో సమావేశమై, నియోజకవర్గానికి అవసరమైన బడ్జెట్ గురించి చర్చించారు. త్వరలో మళ్లీ విజయవాడ వెళ్లి మరింత స్పష్టతతో చర్చించున్నారని వారు తెలిపారు.

"RPI వేదికగా యస్వంత్ అంబేద్కర్ గారి సారథ్యంలో దాసరి చిన్నకేశవులు గారితో కలిసి అంబేద్కర్ వాదంలో నడవడానికి దళితులు సన్నధం అవ్వాలి"

- హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ పీపుల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు :

చిత్తూర్ జిల్లా ప్రతినిధి 3మే 2025 (రిపబ్లిక్ న్యూస్) :చిత్తూర్ కేంద్రంలోని ఇరువారం వార్డ్ నందు నూతనంగా స్థాపించపోయే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభకు తమ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ పీపుల్ జాతీయ నాయకులు జ్ఞాన సుందరి తో బాటు రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు, అంబేద్కర్ మనవడైన యస్వంత్ రావు భీమరావు అంబేద్కర్ ని ఆహ్వానించ తలచ్చినట్టు , 'హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అఫ్ పీపుల్, ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు, ఈ రోజు రిపబ్లిక్ మీడియా తో తెలిపారు. ' ఈ విషయాన్ని మూడు రోజులు క్రితం మహా సముద్రం గ్రామ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభకి విచ్చేసిన, రిపబ్లికన్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చిన్నకేశవులు మరియు మాల ఉద్యోగులు సంఘ నాయకులు తుల్లిబిల్లీ అశోక్ బాబు ఇరువురికి వారూ ఇరువారం యువతతో కలిసినప్పుడు తాము దళిత నాయకులు దేవా,పొన్నూవేలు, రాజు, గాంధీ, మదన్, జయకుమార్, భాస్కర్ విన్నవించుకొన్నట్టు తెలిపారు, ఈ సందర్బంగా డాక్టర్ దాసరి చెన్నైకెశవులు అన్న దళితులు పక్షాన ఎల్లప్పుడూ నిలిచే నాయకులు అనీ 'పిఠాపురం,మల్లం గ్రామం సాంఘిక బహిష్కరణ వివక్ష సమస్యని సుప్రీం కోర్టుకి తీసుకెళ్లి దళితులందరి నమ్మకం సంపాధించుకొన్నారు అనీ బాలు అన్నారు, అందుకే అతని రిపబ్లిక్ పార్టీ ఆంధ్ర నాయకత్వనికి తాము ఎల్లప్పుడ్డు మద్దతుగా ఉంటాము అనీ అన్నారు

రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ -జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 3)

ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. గత వారంలో కర్నూలు జిల్లా పోలీసులు తీసుకున్న చర్యలను జిల్లా ఎస్పీ తెలిపారు.

రోడ్డు ప్రమాదాల కేసులు 12 నమోదు కాగా, 6 మంది మృతి చెందారని, 10 మంది గాయపడినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 170 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, కోర్టుకి హాజరు పరిచామన్నారు.

డ్రోన్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి

డ్రోన్ టెక్నాలజీ శిక్షణ ముగింపు సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ...

కర్నూలు ప్రతినిధి మే 03:-(రిపబ్లిక్ న్యూస్)

డ్రోన్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతోందని, పలు రంగాల్లో డ్రోన్ టెక్నాలజీని వినియోగించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు శనివారం స్థానిక నందికొట్కూరు రోడ్డులోని రవీంద్ర మహిళ ఇంజనీరింగ్ కళాశాల లో డ్రోన్స్ కు సంబంధించిన ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు..అనంతరం మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీ డీఎం అధ్యాపకులచే స్వాయాన్ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న డ్రోన్ టెక్నాలజీ శిక్షణ ముగింపు సమావేశంలో పాల్గొని శిక్షణ పొందిన విద్యార్థులకు కలెక్టర్ సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉన్నతమైన నైపుణ్యాలను పొందాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.యువత ప్రభుత్వ పథకాలు సద్వినియం చేసుకొని నేర్పుతోనే వారి లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో డ్రోన్ టెక్నాలజీ పై ట్రిబుల్ ఐటీ అధ్యాపక బృందం వారిచే శిక్షణ నిర్వహించారని, ఈ శిక్షణ కార్యక్రమంలో 480 మంది విద్యార్థినిలు శిక్షణ పొందారన్నారు.. శిక్షణ పొందిన వారు ప్రజలకు ఉయోగపడేలా డ్రోన్ టెక్నాలజీని వినియోగించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి డ్రోన్ టెక్నాలజీ అభివృద్ధికి పలు చర్యలు తీసుకుంటున్నారని, వాటిని సద్వినియం చేసుకోవాలని సూచించారు. డ్రోన్ల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, రైతులు వ్యవసాయంలో వినియోగించుకునేలా, ప్రమాదాలు జరిగినప్పుడు ఫోటోలను చిత్రీకరించి డ్రోన్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. డ్రోన్ ఆపరేటివ్ పై శిక్షణ పొందిన విద్యార్థులతో డ్రోన్ ఫ్లయింగ్ గురించి, డ్రోన్ పనితీరును గురించి ప్రత్యక్షంగా కలెక్టర్ పరిశీలించారు.. అనంతరం డ్రోన్ కు సంబంధించిన ల్యాబ్ ను ప్రారంభించి, డ్రోన్ అసెంబ్లీ యూనిట్ గురించి విద్యార్థులతో మాట్లాడారు..

అనంతరం శిక్షణ పొందిన 480 మంది విద్యార్థిని లకు సర్టిఫికెట్లను అందజేశారు. రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల అధినేత పుల్లయ్య,కళాశాల చైర్మన్ జివిఎం మోహన్ కుమార్,ప్రిన్సిపాల్ కేఈ శ్రీనివాసు మూర్తి,డా.కే.కృష్ణ నాయక్ అసోసియేట్ ప్రొఫెసర్,డా.ఈశ్వర్ మూర్తి కె.వి అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ సత్య బాబు ప్రొఫెసర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రాజధానికి నిధులు లేకుండా చాక్లెట్ తోనే సరిపుచ్చిన ప్రధానమంత్రి

రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధానికి నిధులు మంజూరు చేసుకోవాలి. సిపిఐ.

నంద్యాల, మే 3, రిపబ్లిక్ న్యూస్ ::

రాష్ట్ర రాజధానికి నిధులు మళ్లించకుండా కేవలం చాక్లెట్ ఇచ్చి సరిపుచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి త్వరగా నిధులు మంజూరు చేయాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. జి. నాగరాముడు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డి. శ్రీనివాసులు. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ.

దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి 2014లో రాష్ట్ర రాజధానికి ప్రారంభానికి పర్యటించినప్పుడు గుప్పెడు మట్టి కుమ్మరించి. గ్లాసు నీరును ఇచ్చి

పోవడం జరిగిందని అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025లో మరోసారి రాష్ట్ర రాజధానికి పర్యటించ డానికి వచ్చిన నరేంద్ర మోడీ గారు కేవలం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి చాక్లెట్ ఇచ్చి సరిపుచ్చడం రాష్ట్ర అభివృద్ధి ఏమాత్రం జరుగుతుందని ప్రశ్నించడం జరిగిందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రారంభోత్సవానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్రానికి పిలిచి నిధులపై ఏమాత్రం హామీలు తీసుకోకుండా వేలాదిమందిని రాజధానికి పిలిచి సభలు ఏర్పాటు చేసి ప్రారంభమై అయిపోయిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీని ఢిల్లీకి పంపడం జరిగింది కానీ రాష్ట్ర రాజధాని పూర్తి చేయాలంటే కొన్ని కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని కేంద్రంలో కూడా కూటమి ప్రభుత్వం అధికారులు ఉంది కావున రాష్ట్ర రాజధాని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేపించుకొని పూర్తిచేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

అమరావతిని భ్రమరావతి చేసిన బాబు

మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు

గుంటూరు, మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- అమరావతి పునః ప్రారంభ సభలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అసత్యాలు చెప్పారని మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. అమరావతి ఒక అంతులేని కథ.. అమరావతి నిర్మించడంలో చంద్రబాబు అట్టర్ ఫ్లాప్ అయ్యారు అని మండిపడ్డారు. అమరావతి కోసం గత చంద్రబాబు ప్రభుత్వంలో 41 వేల కోట్లకు పైగా టెండర్లు పిలిచి 5500 కోట్లు ఖర్చు చేశారు.. గత ఐదు సంవత్సరాల చంద్రబాబు పాలనలో అమరావతి భ్రమరావతి అయింది.. అందుకే చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడించారు అని ఆయన తెలిపారు. 10 సంవత్సరాలు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా విభజన చట్టంలో అవకాశం కల్పించారు.. చంద్రబాబును అక్కడ తంతే ఇక్కడికి వచ్చి పడ్డాడు.. లక్ష కోట్లతో అద్భుతమైన నగరాన్ని నిర్మించడానికి మన రాష్ట్రంలో ఆర్థిక వనరులు ఉన్నాయా అని ప్రశ్నించారు. చంద్రబాబు అమరావతి పేరుతో అందరిని ముంచేశారని అంబటి రాంబాబు

అన్నారు. ఇక, భూములు ఇచ్చిన రైతులకు చంద్రబాబు అభివృద్ధి చేసిన ప్లాట్లు- కూడా ఇవ్వలేకపోయారు అని మాజీమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. అమరావతి విధ్వంసం చేసిన వ్యక్తి చంద్రబాబు.. మేము అన్ని వాస్తవాలు చెబుతున్నాం.. జగన్ అమరావతిని అభివృద్ధి చేద్దామంటే కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారు.. చంద్రబాబు అమరావతి సెల్ఫ్ స్టసైనబుల్ నగరం అని చెప్తున్నారు.. సెల్ఫ్ స్టసైనబుల్ నగరానికి 52 వేల కోట్లు- ఎందుకు అప్పు చేశారు.. జగన్ అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని తప్పుడు ప్రచారం చేశారు.. గత చంద్రబాబు ప్రభుత్వంలో అమరావతిలో శాసనసభకు రూ. 2271 కోట్లు- - టె-ండర్ పిలిస్తే ఇప్పుడు దాన్ని అంచనాలు పెంచారు.. ఇప్పుడు శాసనసభ నిర్మాణానికి రూ. 4689 కోట్లు- అంచనాలు పెంచి -టె-ండర్ల పెంచుతున్నారు.. అమరావతి పేరుతో అప్పులు తెచ్చి చంద్రబాబు దోచుకుంటు-న్నాడు.. ఒక కిలోమీటర్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్లు- ఖర్చు చేస్తున్నారు.. వర్షం పడితే అమరావతి పరిస్థితి ఏంటో అందరికీ తెలుసు అని అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు.

పాములపాడులో ఘనంగా ప్రపంచపత్రిక దినోత్సవ వేడుకలు.

మండలంలోని విలేఖరులందరికీ టోపీలు పంపిణీ చేసిన రాయలసీమ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. శ్రీనివాసులు.

పాములపాడు మే 3 రిపబ్లిక్ న్యూస్:- పాములపాడులోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ప్రపంచ పత్రికా దినోత్సవ సందర్భంగా మండలంలోని విలేకరులందరికి రాయలసీమ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్జె డబ్ల్యూఏ) అధ్యక్షుడు కే.శ్రీనివాసులు(కందనవోలు దినపత్రిక ఎడిటర్), అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులు దేశ పోరాటం తెలుగు దినపత్రిక ఎడిటర్-తుపాకుల.రమేష్, సీమ సింహం తెలుగు దినపత్రిక ఎడిటర్ భూపాల్, దిశ దినపత్రిక జిల్లా ఇన్చార్జ్- యమ్మని.శివన్న లు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని టోపీలు పంపిణీ చేయడం జరిగింది. ప్రపంచ పత్రిక దినోత్సవం సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ఆధ్వర్యంలో ఆర్జెడబ్ల్యూఏ ప్రతినిధులు, మండల విలేకరులతో కలిసి భారీ కేకులు కట్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం కందనవోలు దినపత్రిక ఎడిటర్ అధ్యక్షుడు-కె.శ్రీనివాసులు, శివ సింహం దినపత్రిక భూపాల్ కు పాములపాడు మండల విలేకరులు శాలువాలు కప్పి, బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు లు ప్రధానం చేయడం జరిగింది. ఆర్ జె డబ్ల్యూఏ ప్రతినిధులు తెలుగు ప్రభ విలేకరి-బి.స్వాములు, దేశ పోరాటం తెలుగు దినపత్రిక జిల్లా ఇంచార్జ్-ఎస్.షర్పుద్దీన్ అలి, ప్రజాశక్తి విలేఖరి- గోవింద, యువతరం విలేఖరి-కే.మోసే, మీ సాక్షి విలేఖరి-డి.శ్రీకాంత్, దేశ పోరాటం విలేఖరి ఎం.వెంకట రమేష్, రిపబ్లిక్ న్యూస్ విలేఖరి-ముద్రగడ.శ్రీనివాసరావు, స్వరణ న్యూస్ విలేఖరి-ఎస్.మహబూబ్ భాష, ప్రభ న్యూస్ విలేఖరి-కే.అంకన్న, ఆంధ్రజ్యోతి, సాక్షి, ఆంధ్రప్రభ, వార్త విలేఖరులందరివి సూర్య విలేఖరి షఫీ కి టోపీలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాయలసీమ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు %ఠ% కందనవోలు దినపత్రిక ఎడిటర్-కే.శ్రీనివాసులు, దేశ పోరాటం తెలుగు దినపత్రిక ఎడిటర్-తుపాకుల.రమేష్, సీమ సింహం దినపత్రిక ఎడిటర్- భూపాల్, సీనియర్ జర్నలిస్టులు బి.స్వాములు, ఎస్.షర్పుద్దీన్ అలి లు మాట్లాడుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులందరికీ ప్రపంచ పత్రిక దినోత్సవం శు భాకాంక్షలు పేరుపేరునా తెలియజేస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యం, అతిపెద్ద ప్రజాస్వామ్యం అనే చెప్పే, చెప్పుకునే భారత దేశం పత్రికా స్వేచ్ఛ లో దారుణమైన స్థానంలో అధఃపాతాళంలో ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు, బాధితుల గొంతు, ప్రతిపక్ష పాత్ర పత్రికలదేనన్న విషయం తెలిసిందే అయితే.2024 మే 3న జరిగిన ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ సమావేశంలో, ఐక్యరాజ్యసమితి విద్యా , శాస్త్రీయ మరియు సాంస్కృతిక సంస్థ (యునెస్కో) ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ జర్నలిస్టులపై హింస పెరుగుతున్నట్లు సూచిస్తూ ఒక కొత్త నివేదికను విడుదల చేసిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ జర్నలిస్టులపై పెరుగుతున్న హింసను ఇది హైలైట్ చేసింది , గత 15 సంవత్సరాలలో 44 మంది జర్నలిస్టులు చంపబడ్డారు. ఇది ఆసియా మరియు పసిఫిక్ ప్రాంతంలో అత్యధిక హత్యల సంఖ్యను చూపిస్తుంది . ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచిక అంటే ఏమిటి? దీని గురించి ఇది గ్లోబల్ మీడియా వాచ్డాగ్ రిపోర్టర్స్ విత్అవుట్ బోర్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) విడుదల చేసే వార్షిక నివేదిక ప్రకారం.

2024లో భారతదేశం స్కోరు:

2023లో 161వ స్థానంలో ఉన్న భారతదేశం 2024 నాటికి 180 దేశాలలో 159వ స్థానానికి చేరుకుంది. ర్యాంకింగ్లో ఈ పైకి మార్పు ఉన్నప్పటికీ, భారతదేశం యొక్క స్కోరు 36.62 నుండి 31.28కి పడిపోయింది మరియు భద్రతా సూచిక మినహా అన్ని విభాగాలలో స్కోర్లు తగ్గాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో పత్రికా స్వేచ్ఛ ముప్పు పొంచి ఉందని ఆర్ఎస్ఎఫ్ తెలిపింది. జనవరి- 2024 నుండి, భారతదేశంలో 9 మంది జర్నలిస్టులు మరియు 1 మీడియా కార్యకర్త నిర్బంధించబడ్డారు.టెలికమ్యూనికేషన్స్ చట్టం 2023 , డ్రాఫ్ట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీసెస్ (నియంత్రణ) బిల్లు 2023 మరియు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం 2023 వంటి అనేక చట్టాలు మీడియాను విస్తృతంగా నియంత్రించి మరియు వార్తలను సెన్సార్ చేస్తాయి.ఆర్థిక మరియు రాజకీయ ఒత్తిళ్లు మీడియా స్వాతంత్ర్యాన్ని పరిమితం చేస్తాయని ఈ నివేదిక హైలైట్ చేసింది.

గ్లోబల్ స్కోర్:

2024 నివేదికలో నార్వే, డెన్మార్క్ మరియు స్వీడన్ వరుసగా 1 , 2 మరియు 3 స్థానాలను కొనసాగించాయి . ఎరిట్రియా జాబితాలో అట్టడుగున ఉంది, సిరియా దానికంటే కొంచెం ముందుందన్నారు. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు%% ప్రజాస్వామ్యానికి ప్రమాదం అని అన్నారు.

1993 నుంచి ప్రతియేటా మే-3 వ తేదీన ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో "ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం (వరల్డ్ ప్రెస్ ఫ్రీడం డే)" నిర్వహిస్తున్నదన్నారు. 1991లో పత్రికా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, బహువచన పత్రికారంగం కోసం "విండ్హక్ డిక్లరేషన్" చేసిన సందర్భానికి గుర్తుగా ఈ రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పత్రికారంగ సంక్లిష్ట సమస్యలు, జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకురావడం, పత్రికారంగానికి చెందిన పాలసీలు తీసుకురావడం, మీడియా వ్యక్తులు, పౌర సమాజ పాత్రలను చర్చించడానికి ఈ వేదికను వినియోగించడం జరుగుతోందన్నారు. కృత్రిమ మేధ కొత్త పుంతలు తొక్కడంతో పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు కూడా ప్రభావితం కావడం చూస్తున్నాం. ఇదే వేదికగా విధి నిర్వహణలో అమరత్వం పొందిన జర్నలిస్టుల సేవలను గుర్తు చేసుకోవడం, పత్రికా స్వేచ్ఛ కాపాడటంలో ప్రభుత్వాల పాత్రను గుర్తు చేయడం కూడా జరుగుతుందన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం-2025 ఇతివృత్తంగా "డిజిటల్ యుగంలో రిపోర్టింగ్ : పత్రికా స్వేచ్ఛపై ఏఐ ప్రభావం" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నదన్నారు. నవ్య సాంకేతిక విప్లవ తుఫానులో జర్నలిస్టుల విధులు కూడా పునర్నిర్వచించబడటం, అన్వేషణాత్మక రిపోర్టింగ్లో కొత్తదారులు తెరుచుకోవడం, సమాచారం సులభంగా అందుబాటులోకి రావడం, నిజనిర్ధారణకు నవ్య మార్గాలు ఏర్పడడం, బహు భాషల సమాచారం అందుబాటులోకి రావడం కనిపిస్తున్నదన్నారు. డాటా విశ్లేషణ తేలిక కావడం లాంటి ప్రధాన ప్రయోజనాలే కాకుండా ఏఐతో తప్పుడు సమాచారాలు, సమాచారం అందకపోవడం, డీప్ఫేక్ టెక్నాలజీ తిప్పలు లాంటివి కూడా ఉన్నాయి. పక్షపాత సమాచారం, జర్నలిస్టులపై నిఘా పెరగడం, పని సమానమైన వేతనాలు అందకపోవడం, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా స్వార్థపర రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లడం, పత్రికా రంగ విలువలు పలుచబడడం ఈ దశాబ్దకాలంగా పెరిగిందన్నారు. ఎల్లో జర్నలిజం పురుడు పోసుకోవడం, జర్నలిస్టులపై హత్యాప్రయత్నాలు జరగడం, విలేకరుల కలం నోళ్లు నొక్కడం, జర్నలిజంలో రాజకీయాలు ప్రవేశించడం లాంటి అవలక్షణాలు కూడా ఈ కాలంలోనే బాగా పుట్టుకొచ్చాయి.పెట్టుబడిదారులు సైతం మీడియాలోకి ప్రవేశించడం అతిపెద్ద సమస్యగా పరిణమించిందన్నారు. ఇలాంటి ధోరణులు, సమస్యల మధ్య పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడమంటే కత్తిమీద సామే? అన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం వేదికగా మీడియా స్వేచ్ఛకు సంబంధించిన మౌలిక సూత్రాలపై దృష్టి సారించడం, నిష్పక్షపాతంగా రిపోర్టింగ్ చేయడానికి తగు స్వేచ్ఛను కల్పించడం చేయాలి. రాజకీయ ప్రమేయాలను తగ్గించడం, నిజాయితీ కలిగిన జర్నలిస్టులపై జరిగే దాడులను ఖండించడం, అక్రమార్కుల భరతం పట్టడం, పారదర్శకత పాటించడం, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం జరగాలన్నారు. ప్రపంచ స్థాయి ఐక్యత సాధించడం, వివిధ మీడియా గ్రూపులను ఐక్యంగా కలుపకోవడం, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించే అంతర్జాతీయ వేదికలను ఏర్పాటు చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం లాంటి అంశాలను చర్చించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా అవసరం అన్నారు.రాజకీయ, చట్టపరమైన, ఆర్థిక, సామాజిక అంశాలు పత్రికాస్వేచ్ఛను ప్రభావితం చేస్తున్నాయన్నారు. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు పడితే అన్యాయమే రాజ్యమేలుతుంది, పేదరికం వెక్కిరిస్తుందన్నారు. సమన్యాయం, అభివృద్ధి, రాజ్యాంగ విలువల పరిరక్షణ ఆందోళనకరంగా మారుతుందన్నారు. అందుకే పత్రికాస్వేచ్ఛ ద్వారా ప్రజాస్వామ్యానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రజలకు అనేక విషయాల్లో అవగాహనతో పాటు న్యాయం జరిగే విధంగా ఉంటుందన్నారు. నేటి పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, మీడియా మిత్రుల భద్రత లాంటివి రేపటి సమసమాజ స్థాపనకు ఊతమిచ్చే విధంగా ప్రభుత్వాలు ఉండాలే కానీ, గొంతునొక్కేలా వ్యవహరించకూడదన్నారు. అలా నిజాల్ని మరుగున పరిచే విధంగా వ్యవహరిస్తే భవిష్యత్తు తరం పాలకవర్గాలను క్షమించదన్న విషయం గమనించుకోవాలన్నారు.

రేషన్‌కార్డుదారులకు కెవైసీ గడువు జూన్ 30 వరకు పొడిగింపు

అమరావతి మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు- రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

పెంచలకోన బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం

నెల్లూరు,మే. 03, రిపబ్లిక్ న్యూస్ :- పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లను శనివారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకున్నారు. పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆనం ఆదేశాలు జారీచేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్లు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. 12 రోజుల పాటు- కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు నెలల క్రితం పులి సంచరిస్తోందని సోషల్ మీడియాలో వచ్చిన నేపథ్యంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆనం ఆదేశించారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అర్చకుల సూచనల మేరకు ఆగమ శాస్త్రం ప్రకారం బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు- చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదు

మంత్రి నాదెండ్ల విమర్శలు

గత ప్రభుత్వంపై మంత్రి నాదెండ్ల విమర్శలు

వైసీపీ సర్కారు పెట్టిన బకాయిలు తాము చెల్లించామని వెల్లడి

ధాన్యం కొనుగోలు తర్వాత 24 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నామని స్పష్టీకరణ

అమరావతి మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- ఆంధ్రప్రదేశ్ రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను తమ ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని చెల్లించిందని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. రైతుల సంక్షేమానికి, వారికి సకాలంలో చెల్లింపులు జరపడానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన సుమారు రూ.1,674 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 5.65 లక్షల మంది రైతుల నుంచి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించారు. ఇందుకు గాను రూ.8,277.59 కోట్లను కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వెల్లడించారు.అదేవిధంగా, ప్రస్తుత రబీ సీజన్‌లో కూడా ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు

1,16,627 మంది రైతుల నుంచి 12.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, దీనికి సంబంధించిన రూ. 2,722.81 కోట్లను కూడా 24 గంటల్లోనే రైతుల ఖాతాలకు బదిలీ చేశామని ఆయన వివరించారు. రైతుల కష్టానికి తక్షణమే ప్రతిఫలం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సత్వర చెల్లింపుల విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు అన్ని విధాలా మద్దతుగా నిలవడం, వారి ఉన్నతికి కృషి చేయడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన అజెండా అని నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ, అన్నదాతలకు అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ మేరకు పలు గ్రాఫ్ లను కూడా మంత్రి నాదెండ్ల సోషల్ మీడియాలో పంచుకున్నారు.

అమరావతి పనులు బాధ్యత కేంద్రానిదే

ఐదేళ్లుగా ఎందుకు ఆలస్యం చేశారో మోదీ చెప్పాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్

తిరుపతి,మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- గత ఐదు సంవత్సరాలుగా అమరావతి పనులు ఆగిపోయినందుకు ప్రధాని నరేంద్ర మోదీయే బాధ్యత వహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు.. పనులు ఆగిపోవడంపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. అమరావతి రీలాంచ్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పది సంవత్సరాలకు రాజధాని నిర్మాణానికి పునాదిరాయి వేశారు.. అయితే, దేశంలో కొత్త రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వాల్సింది.. అలా ఇవ్వకుండా అప్పు ఇప్పించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు.. అమరావతి పునఃనిర్మాణ సభలో ప్రధాని మోదీ ప్రత్యేక హోదా మాట ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు నారాయణ..మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తోందన్నారు నారాయణ.. 2029 కల్లా కుల గణన పూర్తిచేసి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.. రాష్ట్రంలో కోడికత్తి, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులు అలానే ఉన్నాయి.. ఆ కేసులను కూడి నిగ్గు తేల్చాలి అని సూచించారు.. ఏపీ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ

మరోమారు జోడీ కట్టబోతున్న రష్మిక, విజయ్

ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు. ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రి÷-లపై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.

శ్రీలీలకు మరో లక్కీ ఛాన్స్

ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వ్రిద్ది సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తేలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

చిక్కుల్లో గాయకుడు సోనూ నిగమ్

ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ (చిక్కుల్లో పడ్డారు. ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన ఓ ప్దర్శనలో పలహాల్గామ్ ఘటనపై అనుచితంగా నోరు పారేసుకున్నాడు. దీంతో ఇప్పుడు అతనిపై అంతా మండిపడుతున్నారు. అక్కడ ఓ అభిమాని తనతో దురుసుగా ప్రవర్తించాడని ఆయన వెల్లడించారు.

సోనూ నిగమ్ వేదికపై పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో సహనం కోల్పోయిన సోనూ పాటలు పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటు-గా స్పందించారు. సోనూ భాషను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఆయన భాషా విద్వేషాన్ని రెచ్చగొట్టారని కన్నడ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగర్‌పై కొంతమంది ఆడియన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు-సమాచారం.

చిరు సరసన నయనతార?

చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడింది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు- ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు- జరిగితే ఇది చిరు - నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

సిద్దు జొన్నలగడ్డ.. బ్రేక్‌తో కొత్త ప్లాన్!

టాలీవుడ్‌లో 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' సినిమాలతో స్టార్ హీరోగా ఎదిగిన సిద్దు జొన్నలగడ్డ ఇటీవల 'జాక్' సినిమాతో షాక్ తిన్నాడు. ఈ యాక్షన్ కామెడీ సినిమా సమ్మర్ లో మంచి స్లాట్ లో రిలీజ్ అయ్యింది. అయినప్పటికీ తొలి రోజు నుంచే డిజాస్టర్‌గా నిలిచింది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం ఆడియన్స్‌ను ఆకర్షించలేకపోయింది. అలాగే సిద్దు క్రియేటివ్ ఇన్వాల్వ్‌మెంట్, అతని భారీ రెమ్యునరేషన్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్ గా మారాయి. ఇక నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ కూడా ఆర్థికంగా ఈ సినిమాతో గట్టిగానే నష్టపోయాడు. అయితే 'జాక్' ఫెయిల్యూర్‌తో సిద్దు జొన్నలగడ్డ ఆలోచనలో పడ్డట్లు తెలుస్తోంది. 'టిల్లు' ఫ్రాంచైజీ విజయాల తర్వాత, ఈ సినిమా అతని ఇమేజ్‌ను దెబ్బతీసింది. సినిమా కథ, ఎక్స్‌క్యూషన్‌లో లోపాలు, సిద్దు టిల్లు క్యారెక్టర్‌ను రిపీట్ చేసినట్లు ఫీలవడం వంటి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, సిద్దు తన నెక్స్ట్ స్టెప్స్‌పై జాగ్రత్తగా ఆలోచిస్తున్నాడు. తన కొత్త సినిమా 'తెలుసు కదా' షూటింగ్ పూర్తి చేసిన తర్వాత లాంగ్ బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించాడు. 'తెలుసు కదా' సినిమా ఈ ఏడాది రిలీజ్ కానుంది. నీరజ కోన డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమాపై ఇప్పటి వరకు పెద్దగా హైప్ అయితే లేదు. ఇక రిలీజ్ సమయానికి ప్రమోషన్ కంటెంట్ పైనే ఆధారపడి ఉంటుంది. ఈ సినిమా తర్వాత సిద్దు 'టిల్లు క్యూబ్', 'బాడస్' సినిమాలపై దృష్టి పెడతాడు. కానీ, ఈ సినిమాల స్క్రిప్ట్‌లపై మరింత టైమ్ తీసుకుని, జాగ్రత్తగా పనిచేయాలని ప్లాన్ చేస్తున్నాడు. 'జాక్' వివాదాలు, నష్టాల తర్వాత సిద్దు జొన్నలగడ్డ తన కెరీర్‌ను రీబిల్డ్ చేసుకోవాలని చూస్తున్నాడు. 'టిల్లు' ఫ్రాంచైజీలో అతని కామెడీ టైమింగ్, స్వాగ్ అభిమానులను ఆకర్షించాయి. కానీ, 'జాక్'లో ఆ మ్యాజిక్ మిస్ అయింది. ఈ సినిమాలో సిద్దు రా ఏజెంట్ రోల్‌లో కనిపించాడు, కానీ కామెడీ, సీరియస్‌నెస్ మధ్య బ్యాలెన్స్ కుదరలేదని విమర్శలు వచ్చాయి. ఈ అనుభవంతో సిద్దు తన స్క్రిప్ట్ సెలక్షన్‌పై మరింత ఫోకస్ చేస్తున్నాడు.

బాక్సాఫీస్ వద్ద 'హిట్ 3' జోరు..

నాచురల్ స్టార్ నాని, శ్రీనిధి శెట్టి కాంబినేషన్ లో తెరకెక్కిన చిత్రం హిట్ 3. క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమా నిన్న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదలై సూపర్ హిట్ తెచ్చుకుంది. దీంతో బాక్సీఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ రాబడతోంది. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా ఏకంగా 43 కోట్ల రూపాయల గ్రాస్ వసూల్ చేసింది. ఈ మేరకు మేకర్స్ పోస్టర్ రిలీజ్ చేశారు. నాని కెరీర్ లోనే తొలి రోజు భారీ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా హిట్ 3 నిలిచింది. మరో రెండు మూడు రోజుల్లోనే ఈ మూవీ రూ. 100 కోట్ల క్లబ్ లో చేరనుంది. ఇప్పటికే నాని నటించిన దసరా మూవీ రూ.100 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసిన సంగతి తెలిసిందే.

దోపిడీ దొంగలు అరెస్టు

దొంగలించిన బంగారం స్వాధీనం -సిఐ ఇస్మాయిల్

పట్టణంలోని ఎన్జిఓ కాలనీలో గత నెల మహిళల వాకింగ్ నిమిత్తం తన ఇంటి నుండి ఒంటరిగా వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు ఆమెను గమనించి వారి ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై ఆమె వద్దకు వెళ్ళి బెదిరించి మెడలోని సుమారు 40 గ్రాముల బరువు కలిగి రూ.3,90,000 విలువ గల బంగారు తాళి బొట్టు చైనును బలవంతముగా దొంగలించి పారిపోయ్యారు. రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న శ్రీ చైతన్య పాఠశాల సమీపంలో నిందితులను అరెస్టు చేయడం జరిగిందని సిఐ ఇస్మాయిల్ పేర్కొన్నారు. అనంతరం సిఐ మాట్లాడుతూ వారి వద్ద నుండి ఈ కేసులో దోపిడీ కాబడిన సుమారు 40 గ్రాముల బరువు గల బంగారు తాళి బొట్టు చైను, రెండు తాళి బొట్టు బిళ్ళలు, ఒక నలుపు రంగు టివిఎస్ రైడర్ మోటార్ సైకిల్, ఒక చెక్క పిడి కలిగిన బాకును స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టణంలో మహిళలు బంగారు నగలు ధరించి ఒంటరిగా తిరుగునప్పుడు తగిన జాగ్రతలు పాటించాలని, ఎవరైనా కుటుంబ సభ్యులను తోడుగా పిలుచుకొని వెళ్లాలని, ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనపడితే 100 కాల్ ద్వారా పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రతిభ కనపరచిన నంద్యాల టౌన్ నంద్యాల 2 టౌన్ సిఐ ఇస్మాయిల్‌ను, సిబ్బంది సుబ్బరాయుడు, మస్తాన్, శ్యామ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ప్రత్యేకంగా అభినందించడమైనది.

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ

భద్రత ఏర్పాట్లు తీసుకోవలసిన చర్యలపై పోలీసు అధికారులకు దిశ నిర్దేశం

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల క్రైం, మే 3, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా ఈనెల 04వ తేదీ ఆదివారం (నేడు) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) పరీక్ష జరుగనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అదికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) పరీక్ష జరుగనున్న కేంద్రాలను అనగా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, ఈ.ఎస్.సి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్ కళాశాల మొదలగు పరీక్షా కేంద్రాలను శనివారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నంద్యాల జిల్లాలో నీట్ పరీక్ష రాసేందుకు సుమారు 1172 అభ్యర్థులు పాల్గొననున్నారు. నంద్యాల పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్షలు ముగిసిన వరకు తెరవడానికి వీలులేకుండా చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులను నిర్దేశించిన సమయంలోపు, పరీక్షా కేంద్రంలో పలికి వెళ్లే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలి. సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచెస్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున అభ్యర్థులను, అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది మినహా ఇతరులను అనుమతించరాదని సూచించారు. అవసరమైతే పరీక్షా కేంద్రాల చుట్టుప్రక్కల డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా బందోబస్తు విధులు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాధ్, తాసిల్దార్ ప్రియదర్శిని, నీట్ కోఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలి

పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

నంద్యాల ప్రతినిధి, మే 03, రిపబ్లిక్ న్యూస్ :- పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి రాయలసీమ జోన్ లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేసిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. డిఈఓ జనార్ధన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, డిసిఓ శ్రీదేవి, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి మాసంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 81 శాతం ఉత్తీర్ణత సాధించి రాయలసీమ జోన్ లోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేసిన విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసించారు. పదవ తరగతి పరీక్షలు ఏ ఉత్సాహంతో చదివి ఉత్తీర్ణులయ్యారో అదే ఉత్సాహం, తపనతో జీవితంలో ఆఖరి మెట్టు వరకు కొనసాగించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. పదవ తరగతి ఉత్తీర్ణతతోనే మురిసిపోకుండా భవిష్యత్తులో రాబోయే పోటీ పరీక్షలలో విజయాలు సాధించేందుకు నిరంతర సాధన చేపట్టాలన్నారు. మన దేశంలో నిర్వహించే రాష్ట్ర, జాతీయ పరీక్షలపై విద్యార్థులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలతో పాటు, రాష్ట్రం, దేశంలో జరుగుతున్న అన్ని అంశాలపై అవగాహన కలిగి వుంటూ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని... తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విషయాలు తప్పనిసరిగా వింటే ఉత్తమ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ చెప్పారు. పెద్దలు ఎంతో అనుభవ పూర్వకంగా చెప్పే మాటలే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలకు అవసరమయ్యే వస్తువులు, పాఠ్యపుస్తకాలు తల్లిదండ్రులే సమకూరుస్తారని... ఆడంబర వస్తువులు కావాలని తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టవద్దని పిల్లలకు బోధించారు. జిల్లాలో ఇంకా 19 శాతం విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణత సాధించలేకపోయారని... కారణాలు విశ్లేషించుకుని త్వరలో రాబోయే సప్లిమెంటరీ పరీక్షలో పాస్ అయ్యే విధంగా చదివించి మెలకువలు నేర్పించాలని ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఆనందం అధికంగా ఉంటుందని ఉంటుందని అందుకు విద్యార్థులు సహకరించాలన్నారు.

అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేసి అభినందించారు. అదే విధంగా వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్

నంద్యాల ప్రతినిధి, మే 03, రిపబ్లిక్ న్యూస్ :ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి వుందని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు గాను ఇప్పటివరకు 5000 మెట్రిక్ టన్నుల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా 25 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తర్వాతనే జొన్నలు అన్లోడింగ్ కి తీసుకొచ్చేలా రైతులకు తెలియజేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఎలాంటి షెడ్యూల్ చేయకుండా జొన్నలు తీసుకొస్తే సంబంధిత రైతుల జొన్నలు కొనుగోలు చేయబడవని తెలిపారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమ పత్రాలు అనగా ఆధార్, బ్యాంకు పాస్ బుక్ మరియు పొలం పాస్ బుక్ ను కచ్చితంగా తీసుకురావడంతో పాటు అపాయింట్ చేసిన ఏజెన్సీ వారికి ఇచ్చి ఆన్లైన్లో ట్రక్ షీట్ జనరేట్ చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ జొన్నల వెహికిల్స్ ని అన్లోడింగ్ గోడౌన్ కి తీసుకొని వచ్చి రెండు మూడు రోజులు నిరీక్షించవద్దని జేసీ తెలిపారు. రైతులెవ్వరు అపోహలకు గురికావద్దని, %ఫీూూ% నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న ప్రతి రైతు జొన్నలను కొనుగోలు చేస్తామని జేసీ వివరించారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు

మహానంది, మే 3,(రిపబ్లిక్ న్యూస్): చదువుకుంటున్న బాలికలకు చిన్నతనంలోనే వివాహాలు చేయడం ద్వారా ఎన్నో అనర్ధాలు వస్తాయని శక్తి టీం ఎస్ఐ దనమ్మ తెలిపారు. బుక్కాపురంలో బాల్య వివాహం చేసుకోబోతున్న అమ్మాయిని గుర్తించి, శనివారం పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. విషయం తెలుసుకున్న శక్తి టీం ఎస్సై దనమ్మ, సిబ్బంది గ్రామానికి చేరుకుని మైనర్ బాలిక తల్లిదండ్రులతో మాట్లాడి, వివాహం జరిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయండి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి, మే, 03, రిపబ్లిక్ న్యూస్ :- నవోదయం 2.0 కార్యక్రమం క్రింద నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో మద్య వ్యసనం వల్ల కలిగే దుష్ప్రభావాలు – నియంత్రణ పై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఈఓ జనార్ధన్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం క్రింద 129 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది సారా రహిత నంద్యాల జిల్లాగా తీసుకొచ్చేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు సారా వల్ల కలిగే అనర్ధాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా డోన్, బనగానపల్లి, ఆత్మకూరు మండలాల పరిధిలో 19 గ్రామాలు ఏ కేటగిరీగా, 19 గ్రామాలు బి కేటగిరీగా, మిగిలిన గ్రామాల్లో సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని... ఆయా గ్రామాల పరిధిలో సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) ను పూర్తి స్థాయి ఏర్పాటు చేసిన మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ జి.రాజకుమారి సూపర్డెంట్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం వ్యసనపరుల కోసం వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసి కార్పొరేట్ స్థాయిలో సేవలందించాలని సూచించిందన్నారు. వ్యసన పరుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి పురుషుల కోసం ఐదు, స్త్రీల కోసం ఐదు బేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ట్రీట్మెంట్ కోసం నమోదయ్యే వారి పేర్లను గోప్యంగా ఉంచి వారికి వైద్యం అందజేస్తామనే భరోసాను కల్పించాలన్నారు. ప్రతి నెల రెండవ, నాలుగవ శనివారాల్లో మద్యం నివారణపై అవగాహన కల్పించాలన్నారు.

నవోదయం కార్యక్రమం క్రింద అవగాహన కల్పించడం ద్వారా గడ్డిమేకలపల్లి గ్రామాన్ని సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కలెక్టర్ కు నివేదించారు. డోన్ మండలంలోని అలెబాద్ తాండాలో పెద్ద ఎత్తున సారా తయారీ చేస్తున్నారని అక్కడి నుంచి సుమారు 10 ప్రాంతాలకు సరఫరా చేయడం జరుగుతుందని ఆ తాండా పై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కు వివరించారు.

శ్రీ నిమిషాంభికాదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల, మే 3, రిపబ్లిక్ న్యూస్ :కర్ణాటక రాష్ట్రం బెంగళూరు – మైసూర్ నగరాల మధ్య శ్రీ రంగపట్నం మేజర్ గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ నిమిషాంభికదేవి అమ్మవారికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మైసూర్ కు వెల్లుతూ మార్గ మధ్యలో ఉన్న పురాతన, ప్రఖ్యాతిగాంచిన శ్రీ నిమిషాంబదేవి అమ్మవారి ఆలయంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేరుకోగానే అమ్మవారి ఆలయ అధికారులు, పూజారులు స్వాగతం పలికి అమ్మవారికి విశేష పూజలు చేయించారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందించి శ్రీ నిమిషాంభ అమ్మవారి చిత్రపటం అందించారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

9948814188,
9985876888

ప్రకటన

ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు,
శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501

డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001

బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com